భానుడు ఉగ్రరూపాన్ని చూయిస్తున్నాడు..గత వారం రోజులుగా ఎండలు దంచికొడుతున్నాయి. మూడు రోజులుగా 40డిగ్రీలకు పైనే టెంపరేచర్ నమోదు కావడం ఆందోళన కల్గిస్తున్నది. ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం 11దాటిదంటే ఎండ వేడిమికి రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. మధ్యాహ్నం వేళలో బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు.

- మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 16, ప్రభాతవార్త

ఉగ్రభానుడు..!

- దంచికొడుతున్న ఎండలు
- మధ్యాహ్నం భాళీగా కనిపిస్తున్న రహదారులు
- మూడు రోజులుగా నిప్పుల వాన
- మరింత పెరిగే అవకాశం ఉందంటున్న వాతావరణ శాఖ
- బయటకు వెళ్లాలంటే జంకుతున్న జనం

జిల్లా	ఉష్ణోగ్రతలు
నాగర్‌కర్నూల్	43.6
మహబూబ్‌నగర్	42.1
గద్వాల	41.3
వనపర్తి	41.2
నారాయణపేట	41.4

ఎండల తీవ్రత ఎక్కువైంది. ఈ ఏడాది ఉష్ణోగ్రత ఇప్పుడే గరిష్ఠానికి చేరుకున్నది. గత వారం కింద అకాల వర్షాల వల్ల కాస్త వాతావరణం చల్లబడినా రెండు,మూడు రోజుల్లోనే ఎండ తీవ్రత గరిష్ఠ స్థాయికి చేరుకున్నది. వారం రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తున్న ఎండలు మంగళవారం నాటికి 43డిగ్రీలకు చేరుకోవడం ఆందోళనకు గురిచేస్తున్నది.

ఆరంజ్ జోన్‌లో పాలమూరు..

45డిగ్రీల కంటే ఎక్కువ టెంపరేచర్ నమోదైతే రెడ్ జోన్‌గా, 40-45డిగ్రీల వరకు ఆరంజ్ జోన్‌గా, 35-40డిగ్రీల వకు ఎల్లో జోన్‌గా వాతావరణ శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని సూర్యాపేట,నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెంలోని కొన్ని ప్రాంతాల్లో 45డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తున్న అంశంగా అధికారులు చెబుతున్నారు. తెలంగాణలోని ఈ మూడు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రెడ్ జోన్‌లో ఉన్నట్లు ప్రకటించింది. అత్యవసర అయితే తప్పా బయటకు రావొద్దని సూచిస్తున్నది. ఉదయం 10గంటల తర్వాత సాయంత్రం 5గంటల వరకు వడగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నది. ఇందులో రెడ్‌జోన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఏ ప్రాంతాలు లేకపోవడం కొంత ఉపశమనం కలిగించినా, నాగర్‌కర్నూల్ జిల్లా దాదాపు చేరువలోకి చేరింది. అయితే ఉమ్మడి పాలమూరులోని అయిదు జిల్లాలు ఆరంజ్ జోన్ పరిధిలోని ఉన్నాయి. ఈ జిల్లాలోని ప్రజలు కూడా అలర్ట్‌గా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

మరో మూడు రోజులు.. రాష్ట్రంలో ఎండలు పెరిగిపోతున్నాయని, మరో మూడు రోజులు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తున్నది. బుధ, గురువారం, శుక్రవారం మూడు రోజులు తీవ్రంగా వడగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అవరమైతేనే బయటకు రావాలని సూచిస్తున్నది. వడదెబ్బ తగిలే అవకాశం ఎక్కువగా ఉందని ఇండ్ల లోనే ఉండాలని హెచ్చరిస్తున్నది. చిన్న పిల్లలు, వృద్ధులను అవసరమైతే తప్పా అనవసరంగా ఉండలకు బయటకు పంపొద్దని అధికారులు, వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒక వేళ బయటకు వెళ్లిన నీళ్ల బాటిల్ వెంట తీసుకెళ్లాలని, తరుచూ నీళ్లు తాగాలని చెబుతున్నారు. ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకట్లు ఉంచుకోవడం మంచిదని, పండ్ల రసాలు ఇంట్లోనే తయారు చేసుకోవడం ఆరోగ్యానికి మేలు అని సూచించారు.

కిటకిటలాడుతున్న పార్కులు,జ్యూస్ సెంటర్లు..

ఎండల తీవ్రతకు జనాలు సేదతీరేందుకు వివిధ మార్గాలను వెతుక్కుంటున్నారు. ముఖ్యంగా శీతల పానీయాలు తాగేందుకు జ్యూస్ సెంటర్లు, చల్లదనం కోసం పార్కులను ఆశ్రయిస్తున్నారు. వీటితోపాటు ఐస్ క్రీం పార్లర్లు, చెరుకు రసం, మజ్జిక, నిమ్మరసం దుకాణాలకు గిరాకీ బాగా పెరిగింది. మహబూబ్ నగర్ పట్టణంలో పార్కులను అద్భుతంగా చేయడంతో బాటసారులు సేదతీరుతున్నారు. కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ మంగళవారం కిటకిటలాడింది. ఎండ తీవ్రత పెరగకముందే వెళ్లి సాయంత్రం చల్లబడ్డాక బయటకు వస్తున్నారు. వెహికిల్స్ పార్కింగ్ స్థలం సరిపడక రోడ్ల వెంట వాహనాలు బారులు తీరాయి. మహబూబ్‌నగర్ రూరల్‌పోలీస్ స్టేషన్ వెనకాల ఉన్న పార్క్, జిల్లా కేంద్రంలోని ఇతర పార్కుల్లో సైతం జనాలు చెట్ల నీడలో సేదతీరుతున్నారు.

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



రైతుల సంక్షేమాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట...

పాడి రైతులకు రూ.50లక్షల వరకు రుణాలు : ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, మే 16 ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని, రైతుల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణం లోని విజయ డైరీ పాలశీతలీకరణ కేం ద్రంలో పాలశీత లీకరణ కేంద్రం అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన మంగళవారం కల్వకుర్తి పాడి రైతులతో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పాడి రైతులకు విజయ డైరీ మరియు ఎస్‌బీఐ బ్యాంక్ ఒప్పందంతో ముద్ర బ్యాంక్ రుణ సదుపాయం అందించడం జరుగుతుందని, ఈ రుణం రైతు యొక్క ఆర్థిక పరిస్థితిని బట్టి రూ.50వేల నుంచి రూ.10లక్షల వరకు పాడి రైతులకు రుణాలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా పాడి రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలు, మందులు, మినరల్స్ ఫీడ్ సప్లిమెంట్స్, దాన, వివాహ కానుక, వైకుంఠ దామ ఖర్చులు మొదలైన సదుపాయాలను వినియోగించుకొని పాడి రైతులు విజయ డైరీకి పాలు పోసి ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే రైతులకు విన్నవించారు. రైతులందరు విజయ డైరీ సదుపాయాలను వినియోగించుకొని విజయ డైరీకి పాలు విక్రయించి ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే సూచించారు. పాడి రైతుల సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డిప్యూటీ డైరెక్టర్ డీ.సత్యనారాయణ, జిల్లా పశువైద్యాధికారులు రమేష్, శివల్కార్, ఉప సంచాలకులు రంగారెడ్డి జిల్లా సుధాకర్, ఎస్‌బీఐ మేనేజర్ శ్రీధర్, కేంద్ర మేనేజర్ ఎంకన్న, నాయకులు ఎండీ.యాకుబ్, శ్రీనివాస్ నాయక్, పాడి రైతులు తదితరులు ఉన్నారు.

గడ్డి విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

నకిలీ విత్తనాలపై నిఘా పెట్టాలి..!

మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవినాయక్ సమీక్ష

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 16 ప్రభాతవార్త : వానాకాలం 2023 సాగులో భాగంగా జిల్లాలో నకిలీ విత్తనాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లాలో నకిలీ విత్తనాల సమస్య లేనప్పటికి ముందు జాగ్రత్త చర్యగా వ్యవసాయశాఖ అధికారులు వారి పరిధిలోని అన్ని విత్తన విక్రయ కేంద్రాలు, డీలర్లు, ఏజెన్సీలపై నిఘా ఉంచాలని చెప్పారు. ఇదే అంశంపై మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వ్యవసాయ అధికారుతలో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్థానిక ఇంటలిజెన్స్ అధికారుల సమన్వయంతో సమాచారం సేకరించి తనిఖీలు చేస్తూ ఎప్పటికప్పుడు నకిలీ విత్తనాల సమస్యల లేకుండా చూడాలని, అదేవిధంగా ఇతర జిల్లాల నుండి వచ్చే నకిలీ విత్తనాలపై కూడా దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడంలో భాగంగా ఇదివరకే జిల్లాలో మంచి చర్యలు చేపట్టినప్పటికి ఆయా తనిఖీల సందర్భంగా గుర్తించిన చిన్నచిన్న లోటుపాట్లను సైతం ఇప్పుడు సవరించుకుని ముందుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్‌ను ఆదేశించారు. జిల్లాలో సుమారు 300ల మంది విత్తన డీలర్లు ఉన్నారని, వ్యవసాయ అధికారులు వారి విధులలో భాగంగా నిరంతరం తనిఖీలు చేస్తూ ఉండాని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు, స్థానిక సబ్ ఇన్స్‌పెక్టర్లు సైతం నకిలీ విత్తనాలను అరికట్టడంలో సహకరించాలని, వ్యవసాయ అధికారులతో పాటుగా తనిఖీకి వెళ్లాలని ఆదేశించారు. ఇదే విషయమై త్వరలోనే వ్యవసాయ, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

ఆసుపత్రిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఉట్కూర్,మే 16 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు సరిపడా మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ డ్యూటీ డ్యాక్టర్‌తో కలిసి ఆసుపత్రిని సందర్శించారు. పరిసరాలను పరిశీలించి ప్రహరీ గోడలను నిర్మించు కోవాలని తెలిపారు. అలాగే ఎమర్జెన్సీ వార్డులో కర్టన్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మెడికల్ గదిని పరిశీలించి పరిశుభ్రతలు పాటించాలన్నారు. డాక్టర్ గదిలో రోగులను పరిరక్షించేందుకై ఓ మంచాన్ని ఏర్పాటు చేసుకునేటట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు గర్భిణీ బాలింతలకు రక్త పరీక్ష నిర్వహించాలన్నారు. ఆసుపత్రి సందర్శన కంటేముందు మన ఊరు మనబడి పనులను పరిశీలించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా పౌరసరఫరా అధికారి మేనేజర్ హాథిరామ్, శ్రీనివాస్, డాక్టర్ తదితరులు ఉన్నారు.

ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

బిల్లులు వస్తలేవని ఆందోళనకు దిగిన సర్పంచ్‌లు

వెల్దండ, మే 16 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ఊరుకులు, పరుగుల మీద పనులు చేయించి నేటికి ఒక సంవత్సరం గడుస్తున్న కానీ అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం గేటు ముందు తమకు బిల్లులు చెల్లించాలని కోరుతూ ఆయా గ్రామాల సర్పంచ్‌లు కార్యాలయ గేటు ముందు భైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, జెడ్పీటీసీ విజితారెడ్డిలు కలుగజేసుకొని సర్పంచ్‌లకు సర్ధి చెబుతూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లి పెండింగ్ బిల్లులను పరిష్కరించుకుందామని వారికి సర్ధి చెప్పిన వినకపోవడంతో పక్క నియోజకవర్గాల సర్పంచ్‌లకు

నిరసన వ్యక్తం చేస్తున్న సర్పంచ్‌లు

గిరిజనులకు స్వర్ణయుగం కేసీఆర్ ప్రభుత్వం...

- 25 నియోజకవర్గాల్లో 2కోట్ల వ్యయంతో సంత సేవాలాల్ గిరిజన భవనాలు
- అచ్చంపేట నియోజకవర్గానికి అదనంగా మరో కోటి...
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

అచ్చంపేట, మే 16 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వంలో గిరిజనులకు ఒక స్వర్ణయుగమని రాష్ట్ర గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం రాష్ట్రమంత్రి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్, గిరిజన తండాల్లో పర్యటించి 85.5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. దీనితో పాటు సీటీడీఎ ద్వారా చెంచుల జీవనోపాధికై 250 కుటుంబాలకు ఒక్కొ కుటుంబానికి రూ.1లక్ష విలువ చేసే యూనిట్లను, అదే విధంగా ఆర్.డి.టీ ద్వారా 250 కుటుంబాలకు రూ.1లక్ష విలువ చేసే యూనిట్లను అందించారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో చెంచులక్ష్మీ రెస్టారెంట్, గిరిజనాభివృద్ధి శాఖ ద్వారా రూ.90లక్షల వ్యయంతో నిర్మించిన వ్యాధి నిర్ధారణ కేంద్రం నూతన భవనాన్ని ప్రారంభించారు. చెంచులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేసిన మంత్రి జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం షెడ్యూల్డ్ ట్రైబల్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.2.25 కోట్ల అంచనాలతో చెంచుపల్లు తాండ నుంచి లక్ష్మాపూర్ వరకు 2.4 కిలో మీటర్ల బీటీ రోడ్డు, లక్ష్మాపూర్ నుంచి శంకరయ్య గుట్ట తాండకు రూ.105 లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. తాండలో వారి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా లంబాడీ మహిళలతో కలిసి నృత్యం చేసి ఉత్సాహ పరిచారు. జాజాల తాండ వరకు బీటీ రోడ్డుకు రూ.120లక్షలు, సర్వారెడ్డిపల్లి తాండకు రూ.175లక్షలు, దాస్య తాండకు రూ.105లక్షలు, గుట్టమీద తాండకు రూ.70లక్షలు, రెసిడెన్షియల్ స్కూల్‌కు రూ.500లక్షలచే చేపట్టే పనులకు శంకుస్థాపనలు చేపట్టారు. అదే విధంగా చెంచుల స్వయం ఉపాధి వారి ఆర్థిక సాధికారిత కొరకు అమరగిరి ఫిష్ స్టోరేజ్ యూనిట్‌కు రూ.35లక్షలు, ఎల్గూర్ షిఫ్ స్టోరేజ్ యూనిట్‌కు రూ.35లక్షలు, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్‌కు రూ.5.5లక్షలు, హాని యూనిట్‌కు రూ.2.70లక్షలు విలువ చేసే యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం అచ్చంపేట శ్యాం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చాక 67 సంవత్సరాలు పాలించిన ప్రభుత్వాలు ఒక ఎత్తైతే... కేవలం 9 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర పరిపాలన ఒక ఎత్తు అన్నారు. అందుకే గిరిజనులకు ఈ 9 సంవత్సరాలు స్వర్ణయుగం లాంటిందన్నారు. ఆడ పిల్ల పుడితే గిరిజనులు పేదరికంతో పెళ్ళిలు చేయలేక, పోషించలేక అమ్ముకునే వారని, కానీ కేసీఆర్ ప్రభుత్వం లక్ష నూట పదాహరులు కళ్యాణలక్ష్మి ద్వారా ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. చెంచులకు, గిరిజనులకు ఆరోగ్యం కొరకు పల్లె దవాఖానాలు,132 రకాల వైద్య నిర్ధారణ పరీక్ష కేంద్రం, విద్య కొరకు గురుకుల పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 25 నియోజకవర్గాల్లో ఒక్కొ నియోజకవర్గంలో రూ.2కోట్ల వ్యయంతో సేవాలాల్ గిరిజన భవనాలు నిర్మించేందుకు మంజూరు చేశారని, 1976 నుంచి 2023 వరకు గిరిజన రిజర్వేషన్‌పై సమీక్ష నిర్వహించలేదని, తెలంగాణ ప్రభుత్వం గిరిజన రిజర్వేషన్‌ను 6 నుంచి 10శాతానికి పెంచిందని తెలిపారు. గురుకుల పాఠశాలలకు 240 కోట్లు, ప్రతి యూనివర్సిటీలో హాస్టల్ వసతులకు 140 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక శాసన సభ్యుల అభ్యర్థన మేరకు అచ్చంపేట సేవాలాల్ భవనానికి అదనంగా రూ.మరో కోటి రూ॥లు, మద్ది మడుగు ఆంజనేయస్వామి దేవస్థానం దగ్గర భక్తుల సత్రం కొరకు కొటి రూ॥లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ రోజు చేసిన శంకుస్థాపన పనులను ఎన్నికల లోపు ప్రారంభోత్సవం చేసుకునే విధంగా అందగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ ఈ రోజు శంకుస్థాపన చేసిన పనుల్లో నాణ్యత లోపం లేకుండా దగ్గరుండి పూర్తి చేపిస్తాన్నారు. వచ్చే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి అచ్చంపేట నియోజకవర్గానికి వస్తారని, ఉమా మహేశ్వరం రిజర్వాయర్, నిరంజన్ షా వలి రిజర్వాయర్ ప్రాజెక్టులు మంజూరు చేయించి శంకుస్థాపనలు చేయించడం జరుగుతుందన్నారు. 1600 కోట్లతో అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకంకు స్టేజ్ 1, స్టేజ్ 2గా విభజించుకొని పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. డిండి రిజర్వాయర్, రాయల్ గండి రిజర్వాయర్ ద్వారా అప్పర్ ప్లాట్‌కు సాగు నీరు తీసుకు వస్తానని తెలియజేశారు. ఇప్పటికే కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని తెలిపారు. సేవలాల్ భవనానికి మరో కోటి రూ॥లు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క వర్గానికి సంబంధించిన అవసరాలు, వారి ఆర్థిక సాధికారిత కొరకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అచ్చంపేట శాసన సభ్యులు తన నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. అదనపు కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో 14500 మంది చెంచులు నివసిస్తున్నారని, వారి ఆరోగ్య, విద్య, ఆర్థికాభివృద్ధికి అన్ని రకాలైన సహాయ - మిగతా2లో..

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

పలు అభివృద్ధి పనుల శిల ఫలకాలను ప్రారంభిస్తున్న మంత్రి

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలి:జిల్లా కలెక్టర్

గద్వాల ప్రతినిధి, మే 16 ప్రభాతవార్త : జిల్లాలో ముందస్తు ప్రణాళికతో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్రవ్యవసాయ,సహకార,మార్కెటింగ్‌శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, డిజిపి అంజనికుమార్, రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, పోలీస్‌శాఖ ఉన్నత అధికారులతో కలిసి వానాకాలం సీజన్ ముందస్తు ఏర్పాట్లపై వ్యవసాయ అధికారులు, టాస్క్‌ఫోర్స్ అధికారులతో విడియో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలు నుండి జిల్లా కలెక్టర్ డా.వల్లూరుక్రాంతి,జిల్లా ఎస్పీ సృజనతో కలిసి పాల్గొన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు, కోట్లాది మందికి ఉపాధి కల్పించడం జరుగుతున్నదని, గడిచిన 9 ఏళ్లలో వ్యవసాయ రంగానికి దాదాపు 45లక్షలకోట్లు కేటాయించడం జరిగిందని, దేశంలో మనకంటే రెండు,మూడు రెట్లు పెద్ద రాష్ట్రాల్లో సైతం ఇంత భారీగా ఖర్చు చేయలేదన్నారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న రైతు అనుకూల విధానాలకారణంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించడంతో పాటు పంట దిగుబడి అధికంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువులను స్టాక్ ఉంచుకోవాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా ప్రస్తుత కాలంలో నకిలీవిత్తనాలు మార్కెట్‌లో దాదాపు మాయమయ్యాయని,అక్కడక్కడ ఉన్న కొన్ని నకిలీలను పూర్తిగా అరికట్టాలని, అమాయకులకు ఇబ్బంది కలిగించరాదని, క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించి పక్క రాష్ట్రాల నుండి వచ్చే నకిలీ విత్తనాలు, ఎరువులపై దృష్టి సారించి పకడ్బందీగా నియంత్రించాలని అన్నారు. దేశంలో ఉన్న విత్తన అవసరాలలో దాదాపు 60శాతం మేర తెలంగాణ నుండి సరఫరా చేస్తున్నామని, దేశానికి విత్తన బాండాగారంగా తెలంగాణ ఆవిర్భవించిందని తెలిపారు. తెలంగాలో ఉన్న విత్తన ఉత్పత్తి పరిశ్రమకు ఇబ్బంది కలగకుండా నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలని, నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుండి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిఘా పెంచాలని మంత్రి తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1.50 లక్షల ఎకరాలలో పత్తి, 1 లక్ష వరకు మిర్చి వేయుటకు అంచనాలు ఉన్నాయని, రైతు వేదికల్లో టాస్క్‌ఫోర్స్ సమావేశాలు ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలు అరికట్టడానికి అనుసరించాల్సిన పద్ధతులను రైతులకు వివరించమని, బార్డర్ ఏరియాలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని మంత్రికి తెలిపారు. మంత్రి సూచనల మేరకు వచ్చే వానాకాలం వివిధ పంటల కింద అవసరాల కోసం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలో టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

జిల్లా ఎస్పీ సృజన మాట్లాడుతూ జిల్లాలో బార్డర్ ఏరియాలలో మొత్తం 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, జిల్లాలో 272 షాపులను రైడ్ చేశామని, 48 మందిని బైండోవర్ చేశామని, జిల్లా, మండల స్థాయిలో టాస్క్‌ఫోర్స్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సమాచారం వస్తే ఖచ్చితంగా కేసులు పెడుతున్నామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు క్షేత్రస్థాయిలో రైతుల నుండి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ నకిలీ విత్తనాలపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందనాయక్, డిఎస్పీ రంగస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్‌లు సంగీత, సక్రినాయక్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

ఘనంగా మైసమ్మ అమ్మవారి వేడుకలు..

దేవరకద్ర,మే 16 ప్రభాతవార్త: దేవరకద్రలో మంగళవారం గ్రామదేవత మైసమ్మ అమ్మవారి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత పెట్రోల్‌బంక్ ఎదురుగా ఉన్న మైసమ్మ అమ్మవారి వేడుకలను గత 20ఏళ్ళుగా అత్యంత ఘనంగా నిర్వ హించడం ఆనవాయితీగా వస్తుంది. దాదాపు 18 రూట్లకు చెందిన ఆటో,డ్రైవర్స్ యూనియన్స్ వారితో పాటు దేవరకద్రమండలం ఆటోయూనియన్,డ్రైవర్స్ ఓనర్స్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే ఈవేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నైవేధ్యాలు సమర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి గుడిని మామిడితోరణాలు. పూలతో అలంకరించారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న శ్రీకాంత్‌యాదవ్

శ్రీకాంత్‌యాదవ్ పూజలు.. దేవరకద్రలో మంగళవారం గ్రామదేవత మైసమ్మ అమ్మవారికి దేవరకద్ర మండలం ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుర్వకెంగూరి శ్రీకాంత్‌యాదవ్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు కె.రాము, ఉపాధ్యక్షుడు గోవిందు,ప్రధాన కార్యదర్శి కోట్ల రామకృష్ణ,సలహాదారులు ఎల్లప్ప,శేఖర్‌రెడ్డి,శేఖర్, సత్తి,ఆటో యూనియన్ సభ్యులు ప్రశాంత్,అంజి, వెంకటేశ్,మల్లేశ్,తిరుపతి, మైబు,రాఘవేందర్, భీమాచారి తదితరులు పాల్గొన్నారు.

దోమ కాటు నుంచి రక్షించుకుందాం..

- మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే16, ప్రభాతవార్త: దోమకాటు నుంచి మనల్ని మనం రక్షించుకుందామని జడ్చర్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దోరెపల్లి లక్ష్మీరవీందర్ అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, కౌన్సిలర్లు, వైద్య, ఆరోగ్య సిబ్బందితో కలిసి జడ్చర్ల మున్సిపాలిటీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వార్డులకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో పర్యటించారు. అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు వ్యాపిం చవని పేర్కొన్నారు. ఇంటి పరిసరాల్లో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమ కాటు నుంచి రక్షించుకోవాలని దోమ తెరలను వాడాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని కోరారు. కాలనీల్లో ఇండ్ల ముందు డ్రైన్‌లను పరిశీలిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కుమ్మరి రాజు, ఆలూరి శశికిరణ్, వైద్యాధికారులు డా సమత, పార్వతమ్మ, ఆర్‌పీలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నిల్వ నీటిని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్ మహమూద్ షేక్

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వీరన్నపల్లి ముదిరాజ్ సంఘ సభ్యులు

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 16 ప్రభాతవార్త : బిఆర్ఎస్ సంక్షేమ ప్రభుత్వమని తెలంగాణ ప్రభుత్వం గత 9 ఏళ్లుగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలోకి నిరంతరంగా చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బాలానగర్ మండలం వీరన్నపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారి కి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే కీలకమని, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని అన్నారు. కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తె లంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ పథకాలను దేశవ్యాప్తంగా చేసేందుకు సీఎం కెసిఆర్ నడుం బిగించారని, నాయకులు పార్టీ శ్రేణులు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు.

పార్టీలో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులతో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

సిఎంఆర్‌ను నెలాఖరుకు పూర్తి చేయాలి..

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 16 ప్రభాతవార్త : రైస్ మిల్లర్లు పెండింగ్‌లో ఉన్న కస్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్)ను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ అనిల్‌కుమార్ కోరారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో కస్టం మిల్లింగ్ రైస్,(సిఎంఆర్) పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మిల్లర్లు వారికి కేటాయించిన సిఎంఆర్‌ను పెండింగ్‌లో ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌పై సమీక్షించారు. కేవలం 14 రోజుల సమయం మాత్రమే ఉన్నందున త్వరితగతిన సీఎంఆర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావుతో కోరారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది వారి పరిధిలోని రైస్ మిల్లులను ఎప్పటికప్పుడు సందర్శించి సిఎంఆర్ డెలివరీ ఎప్పటికప్పుడు అయ్యేలా చూడాలని, ఎవరైనా మిల్లర్లు తక్కువగా ఇచ్చినట్లయితే ఆ జాబితాను ఆధారంగా చేసుకుని వారు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావుతో పాటు పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ప్రవీణ్, పౌర సరఫరాల జిల్లా అధికారి బాలరాజు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటిలు, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, విజయ్‌కుమార్ సమావేశానికి హాజరయ్యారు.

సమీక్షలో మాట్లాడుతున్న పౌర సరఫరాల శాఖ కమిషనర్

గిరిజనులకు స్వర్ణయుగం కేసీఆర్ ప్రభుత్వం...

మొదటిపేజీ తరువాయి భాగం...

సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. చెంచులకు 102 పక్కా ఇళ్లు, ఆరోగ్య కేంద్రాలు, సోలార్ లైట్లు, తా గునీరు, స్వయం ఉపాధికి ఆర్థిక సహకారం, గర్భిణీ, పిల్లలకు ప్రత్యేకమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో గిరిజనశాఖ సంయుక్త కార్యదర్శి సర్వేశ్వర రెడ్డి, సీఈ జ్యోతి, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులుమనోహర్,మార్కెటింగ్‌చైర్మ న్ బి.అరుణ,పదర జెడ్పీటీసీ రాంబాబు, అచ్చంపేట జెడ్పీటీసీ ,మంత్రియనాయక్,ఎంపీపీ శాంతభా యి,బీఆర్ఎస్‌నాయకులు గోపాల్,తుల సీరాం,అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

లబ్ధిదారులకు యూనిట్లు అందజేస్తున్న మంత్రి

బిల్లులు వస్తలేవని ఆందోళనకు దిగిన సర్పంచ్‌లు

మొదటి పేజీ తరువాయి భాగం...

వెంటనే బిల్లులు మంజూరవుతున్న మన మండల సర్పంచ్‌లకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అప్పులు చేసి పనులు చేపడుతున్న బిల్లులు రాకపోవడంతో మనో వేదనకు గురవుతున్నామని పేర్కొన్నారు. బిల్లులు రూ.30 నుంచి రూ.50లక్షల వరకు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాఘాయిపల్లి గ్రామ సర్పంచ్ అచ్చాలు మాట్లాడుతూ బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పరిస్థితి ఇలాగే ఉంటే భార్యభర్తలు ఆత్మహత్య చేసుకుంటామని, మా ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆందోళన చేస్తున్న సర్పంచ్‌లు రాంచంద్రారెడ్డి, దార్ల కుమార్, రామకృష్ణ, వీరయ్య, శ్రీనునాయక్, పత్యనాయక్, కుమార్, శంకర్‌నాయక్, అంజయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

కొత్త కలెక్టరేట్‌లో కార్యాలయాల కేటాయింపులు పూర్తి..

గద్వాల ప్రతినిధి,మే 16 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కొత్త కటెక్టరేట్ భవన సముదాయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. అందులో ఏర్పాటయ్యే ఆయా జిల్లా కార్యాలయాలకు గదులు కేటాయించి, బోర్డులు ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో వివిధ శాఖల అధికారులు వారికి కేటాయించిన కార్యాలయాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. నాలుగు రోజుల క్రితం కలెక్టర్ వల్లూరు క్రాంతి కొత్త కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పనుల విభజన చేశారు ఏ క్షణంలోనైనా కొత్త కలెక్టరేట్ సమీకృత భవన సముదాయం ప్రారంభోత్సవ తేదీని ప్రకటించే అవకాశం ఉందని, అందుకనుగుణంగా ఏర్పాట్లను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 20 తర్వాత ప్రారంభోత్సవం జరిగే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ప్రస్తుతం గద్వాలలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు క్యాంపు కార్యాలయాన్ని ప్రస్తుతం జిల్లా కలెక్టర్ సముదాయ భవనంగా వినియోగిస్తున్నారు. జిల్లాలో జిల్లా స్థాయి అధికారుల కార్యాలయాలు ప్రజలకు అందుబాలో లేవని భావించిన ప్రభుత్వం వాటన్నింటిని ఒకే సముదాయంలోకి మార్చి సేవలు అందించాలనే ఉద్దేశంతో కలెక్టరేట్ సమీకృత భవనాలను నిర్మించాలని నిర్ణయించింది. ఆ మేరకు గద్వాలలో పిజెపి క్యాంపు కార్యాలయంలో 20 ఎకరాలను సేకరించారు. సుమారు 6 ఎకరాల్లో భవన నిర్మాణం చేపట్టారు. తొలుత రూ. 30.88 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణాలు చేపట్టారు. అంచనా విలువను రూ. 52.18కోట్లకు పెంచారు. సమీకృత భవనంలో మూడు అంతస్తుల్లో వివిధ శాఖలకు చెందిన 36 జిల్లాస్థాయి కార్యాలయాలను నిర్మించారు. కలెక్టర్ కార్యాలయంతోపాటు, అదనపు కలెక్టర్‌ల కార్యాలయాలు, విశ్రాంతి హాలు, విడియో కాన్ఫరెన్స్ హాలుతో పాటు, మొదటి, రెండో అంతస్తుల్లో జిల్లాస్థాయి అధికారుల కార్యాలయాల నిర్మాణాలను పూర్తి చేశారు. కలెక్టరేట్ భవనం పక్కనే ముఖ్య అధికారులు నివాసం ఉండేందుకు 8 నివాస భవనాలు నిర్మించారు. సేకరించిన మొత్తం భూమిలో 60 వేల చదరపు గజాల్లో సివిల్ నిర్మాణాలను పూర్తి చేశారు.

గద్వాల జిల్లా కొత్త కటెక్టరేట్ భవన సముదాయం

గ్రౌండ్ ఫ్లోర్‌లో.. కలెక్టర్ కార్యాలయం, జిల్లా పౌరసంబంధాల శాఖ, జిల్లా కోశాధికారి కార్యాలయం,స్ట్రాంగ్‌రూం, జిల్లా శిశు సంక్షేమశాఖ, చైల్డ్ వెల్ఫేర్, జిల్లా వికలాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్స్ జిల్లా కార్యాలయం.

మొదటి అంస్తులో... జిల్లా వ్యవసాయ శాఖ, ఆత్మ కార్యాలయం, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ, మత్స్య, జిల్లా ముఖ్యప్రణాళిక, భూగర్భ జల, ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీ సంక్షేమం, ఎస్సీ కార్పోరేషన్, సహకారశాఖ, ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్, జిల్లా విద్యాశాఖ, జిల్లా పంచాయతీ, ఈఈ మిషన్ భగీరథ (ఇంట్రా) డివిజన్ కార్యాలయం, ఈఈ మిషన్ భగీరథ (వాటర్ గ్రిడ్) డివిజన్ కార్యాలయం, జిల్లా చేనేత, జౌళిశాఖ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య వైద్యశాఖ కార్యాలయం.

రెండో అంతస్తులో...

జిల్లా పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల శాఖ మేనేజర్ కార్యాలయం, మార్కెటింగ్ శాఖ, లీగల్ మెట్రాలజీ, ఆడిట్ కార్యాలయం, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూసేకరణ), నీటి పారుదల శాఖ, రోడ్లు, భవనాల శాఖ, ప్రొహిబిషన్, ఎక్సైజ్, అటవి, పరిశ్రమల శాఖ, భూగర్భగనులు, జిల్లా కార్మిక శాఖ కార్యాలయం.

వెంకటాపూర్ గ్రామాభివృద్ధికి కృషి:ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

కల్వకుర్తి, మే 16 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. గ్రామంలోని వీరనాగమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న పొతుగంటి శ్రీశైలం, ఆంజనేయులు, మాయని వెంకటయ్యలను పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మాయని లక్ష్మణ్ కుటుంబాన్ని పరామర్శించి వారి పిల్లలను ఆదుకుంటామని, వారికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. దివ్యాంగుడు జగదీశ్వర్‌పై చదువులకు అండగా ఉంటానని, అనంతరం ధర్మారెడ్డి కూతురు చైతన్యని పరామర్శించి అండగా నిలుస్తానన్నారు. వెంకటాపూర్ తాండకు చెందిన శంకర్ తండ్రి చనిపోవడంతో కుటుంబాన్ని పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు విద్య, వైద్యం, ఉపాధి అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ తెలిపారు.

కార్యక్రమంలో గ్రామస్తులు రాపోతు అనిల్‌గౌడ్, కాయితీ జైపాల్‌రెడ్డి, నంబు ఇస్తారి, ఐలెన్, సతీష్, శంకర్, శేఖర్, శంకర్‌నాయక్, మహేష్, కిరణ్, కృష్ణ, చంద్రయ్య, హన్మంతు, కృష్ణమ్మ, వెంకటమ్మ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

దివ్యాంగుడు జగదీశ్వర్‌ను పరామర్శిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

వినూత్న పద్ధతిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు మరో ప్రయత్నం...

ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా, ప్రజల ద్వారా వచ్చిన వినతులను, సమస్యలను వింటూ ఆ సమస్యల పరిష్కారం కోసం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మరో అడుగు ముందుకేసి గత రెండు రోజుల నుంచి మార్నింగ్ వాక్‌తో ప్రజల దగ్గరకు నేరుగా వెళ్లి, వారి సమస్యలను తెలుసుకుంటూ ఒక సాధారణ వ్యక్తిలా, సామాన్య ప్రజానీకంతో కూరగాయల మార్కెట్‌లో, చాయ్ హోటల్, టిఫిన్ బండి దగ్గర ప్రజలతో మమేకమవుతూ వారి సాధక బాధకలు వారి చుట్టు ఉండే సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. మార్నింగ్ వాక్‌తో ఫౌండేషన్ చైర్మన్ ప్రజలకు మరింత చేరవవుతున్నారు.

మార్నింగ్ వాక్‌లో చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

పేదలకు అందని ద్రాక్షగా మారినవిద్య..

బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 16 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు అందని ద్రాక్షగా విద్య మారిందని భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్తకోట కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ కలెక్టర్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇటీవల వచ్చిన పదవ తరగతి ఫలితాలను చూస్తే ప్రభుత్వ పాఠశాలల విద్యాబోధన ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు, బోధన సిబ్బందిపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల భవిత ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రభుత్వం వెంటనే మన ఊరు మనబడి కింద ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించి నాణ్యమైన విద్యనందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టేందుకు ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాలలు తెరిచేలోపు పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. లేనిచో భారతీయ జనతా పార్టీ యువమోర్చా తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజు, యువమోర్చా పట్టణ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి, కార్యకర్తలు ఉదయ్ రాథోడ్, వేణు, నరేష్‌చారి, చెన్నయ్య, ప్రసాద్, రాము, విజయ్ పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేస్తున్న బిజెపి యువమోర్చా సభ్యులు

గోనే సాల్మన్ రాజుకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి..

-జిల్లా ఫాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాస్టర్ పీఎం జాన్ రామస్వామి

కల్వకుర్తి, మే 16 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని క్రైస్తవ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న గోనే సాల్మన్ రాజుకు గవర్నర్, ముఖ్యమంత్రి కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఫాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాస్టర్ పీఎం జాన్ రామస్వామి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కల్వకుర్తిలో నిర్వహించిన ఫాస్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గోనే సాల్మన్ రాజు తెలంగాణ యూనైటెడ్ క్రిస్టియన్స్ అండ్ ఫాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, బీఆర్ఎస్ నాయకులుగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పనిచేస్తూ ఇటు క్రిస్టియన్ మైనార్టీ సోదరులను ప్రభుత్వ కార్యక్రమాల్లో, సామాజిక కార్యక్రమాలకు కలుపుకుపోతున్న గోనే సాల్మన్ రాజుకు క్రిస్టియన్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు సముచిత న్యాయాన్ని అందిస్తున్నారని ఆయన అన్నారు. గతంలోఎన్నడు లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం క్రైస్తవ సోదరుల సామాజిక వర్గ అభ్యున్నతికి పాటు పడుతుందని పీఎం జాన్ రామస్వామి తెలిపారు. కార్యక్రమంలో రెవ మెన్నో జోయల్, రెవ రాజనందం, రేవ రూపస్, రేవ దేవదాస్, రాజరత్నం, జంగయ్య, పోస్టర్స్ జీకే ఒనేసిఫర్, జిల్లా సేవకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పీఎం జాన్ రామస్వామి

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పోరేట్

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : మిర్జాపురం వెంకటేశ్వర్‌రెడ్డి

గద్వాల ప్రతినిధి,మే 16 ప్రభాతవార్త : బిజెవైఎం రాష్ట్రశాఖ ఆదేశానుసారం, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ సూచన మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా బిజెవైఎం అధ్యక్షులు మిర్జాపూర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సంవత్సరం మొదలు కాగానే విద్యార్థులకు సమాయానికి పుస్తకాలు, యూనిఫామ్, నాణ్యమైన భోజనం అందజేయాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం బిజెవైఎం అధ్యక్షులు మిర్జాపూర్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలలో మధ్య తరగతి తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించలేక చితికిపోతున్నారని ఫీజులను నియంత్రించాల్సిన ప్రభుత్వం ఈ బాధ్యతను విస్మరిస్తోందని, తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్ సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిజెవైఎం రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా ఈ కెసిఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం కళ్లు తెరిచి రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని అమలుచేసి ఫీజుల నియంత్రణ చేయాలని లేకపోతే బిజెపి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమలికంటి రామాంజనేయులు, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసాయి హరిప్రసాద్ పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పిస్తున్న బిజెవైఎం నాయకులు

ఆశా కార్యకర్తలచే డెంగ్యూపై అవగాహన ర్యాలీ..

ఉట్కూర్,మే 16 ప్రభాతవార్త : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉట్కూర్ పరిధిలో గల ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలచే డెంగ్యూపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వైద్యాధికారి డా. వంశీకృష్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి విజయకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షులు మణిమాల, ఆరోగ్య కార్యకర్తలు మహేశ్వరి, కవిత, ఆశా కార్యకర్తలు, స్టాఫ్‌నర్సు, ఫార్మాసిస్టు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

దేవరకద్ర,మే 16 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం 290 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2059 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1549 ధర పలికింది. అలాగే 18 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1559 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.1459 ధర పలికింది. అలాగే 18 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5319 ధర పలికింది. అతి తక్కువగా కూడ అంతే ధరపలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

డంపింగ్‌యార్డ్ నిర్మాణ పనుల పరిశీలన

కల్వకుర్తి, మే 16 ప్రభాతవార్త: పట్టణ పరిధిలో నూతనంగా నిర్మాణం చేయుచున్న డంపింగ్‌యార్డ్, ఎఫ్ఎస్‌టీపీ పనులను కమిషనర్ ఆశిత కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సంగీత, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి శివకృష్ణలు పరిశీలించారు. సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ పనులను నాణ్యతాయుతంగా చేపట్టి త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు. మరియు పురపాలక సంఘం సిబ్బందితో, మహిళా సంఘాల వారితో సమావేశం నిర్వహించి పర్యావరణహిత జీవన శైలిపై అవగాహన కల్పించి పర్యావరణ హిత జీవనశైలిపై ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో ఎఈ, సానిటరీ ఇన్స్పెక్టర్, ఈఈ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయిలో క్రీడల్లో రాణించాలి..

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూరు,మే 16 ప్రభాతవార్త : మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల ఆవరణలో సీఎంకప్ 2023 క్రీడలను కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువతలోని ప్రతిభను వెలికితీస్తూ జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే సీఎం కప్ లక్ష్యమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్

మళ్ళీ చిగురిస్తున్న అపరసంజీవని

■ ఎండుతున్న వేపచెట్ల చిగుళ్ళు
■ ఆకుపచ్చగా కనిపిస్తున్న వేపచెట్లు

దేవరకద్ర, మే16 ప్రభాతవార్త: జిల్లాలో ఎండుతున్న వేపచెట్లు మళ్ళిచిగురించడం ప్రారంభం అయింది. ఔషదాల గనిగా పేరుగాంచిన ఆదుకొనే వృక్షం గడ్డు పరిస్థితి ఎదుర్కొన్న విషయం విధితమే.గత రెండునెలల క్రితం వేప చెట్లన్ని ఎండిపోవడం ప్రారంభించాయి.దీంతో ప్రజలు ఆంధోళన చెందారు. అయితే మళ్ళీ వేపచెట్టు చిగురించడం ప్రారంభం కావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకొంటున్నారు. పలుదేవతలను వేపవృక్షంతో పోల్చుతూ తెలంగాణలో పలు పండుగలు జరుపుకొంటారు. ముఖ్యంగా బోనాల పండుగ వచ్చిందంటే చాలు ముందుగాగుర్తుకు వచ్చేది వేపచెట్టే...అమ్మవారి గుళ్ళకు వేపతోరణాలు కట్టడం దగ్గరునుంచి,ఉగాది పచ్చడిలో వేప పూవేపకొమ్మలేకుంటే అసలు బోనాల పండుగే లేదని స్థాయికి వేప పూతను ఉపయోగించడం అనాదిగా వస్తున్న ఆచారం. అంతేగాకుండా పెట్టుకొనే సబ్బుల దగ్గరినుండి వాడే టూత పేస్టులు,ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే టానిక్‌లు,క్రిమిసంహారక మందులలో కూడ వేపను తరచూ వాడుతుంటాము. అందుకే వేప ఎంతో ప్రధాన్యత సంతరించుకొంది.దీంతో వేపసుగుణాల మూటగా మారింది. దీంతో అపర సంజీవనిగా మారింది. ఇలా ఎన్నో సుగుణాలు కల్గిన వేపవృక్షాలు గత ఏడాది మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ చూసినా ఎండిపోయాయి. కొన్ని రోజుల తరువాత మళ్ళి వేపచెట్లు యధాస్థితికి చేరుకొన్నాయి. అయితే గత రెండు నెలల క్రితం మళ్ళి అదే తరహాలో వేపచెట్లు మళ్ళి ఎండిపోవడం ప్రారంభించాయి.పచ్చదనాన్ని పూర్తిగా కోల్పోయాయి. ఈ విధంగా ఏ చెట్లు కూడ ఇలా ఎండిపోలేదు.ఎలాంటి వాతావరణాన్ని సైతం తట్టుకొనే వేప చెట్లు మాత్రంఈ విధంగా ఎండిపోయాయి.అన్ని చెట్లు ఈ విధంగా మారి ఎండిపోతే ఏదో వ్యాధి వల్ల ఈ విధంగా ఎండిపోతున్నాయని అనుకోవచ్చు. కేవలం వేప చెట్లు మాత్రమే ఈ విధంగా ఎండిపోయాయి.దీంతో వేప చెట్లకు ఏదో జరుగుతుందని ప్రజలు ఆంధోళన చెందారు. జిల్లాలోని ఏ గ్రామంలో చూసినా వేప చెట్ల పరిస్థితి అప్పట్లో ఇదే విధంగా మారి ంది.ఈ తరుణంగా వేపచెట్లన్ని మళ్ళీ చిగురించడం ప్రారంభం అయింది.

ఎండిపోయిన వేపచెట్టు(ఫైల్)

ఇలా ఎండిపోయాయి: వేప చెట్లు ముందుగా చిగురు కొమ్మలు ఎండిపోవడం ప్రారంభమై నల్లగా మారి అది కాస్త వ్యాపించి చెట్లంతా నలుపురంగులో మారి ఎండిపోయాయి. దీంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తపరిచారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారంతో పచ్చదనంతో పరవళ్లు తొక్కుతున్న తరుణంలో తెలంగాణలో ఈ విధంగా వేప చెట్లు ఎండిపోతుండటంతో అప్పట్లో ప్రజలు ఆంధోళన చెందారు. వేప చెట్లు ఇలా మారిపోవడానికి ఆ చెట్లకు పోషకాల లోపమా..వాతావరణంలోని మార్పులా...కురిసిన వర్షాల వల్ల ఖనిజలవణాల కారణం వల్లనా,భూమిలో జరుగుతున్న పరిణామాలా అని ఎవరికి కూడ అర్థం కావడంలేదు. వేప చెట్ల ఆకులు,చిగుళ్ళు కొమ్మల నుంచి ఎండిపోయినట్లుగా ముదురు ఇటుక రంగులో ఉంటూ కిందకు ఆకులు వాడిపోయాయి.

ఆకుపచ్చగా వేపచెట్లు: జిల్లాలో ప్రస్తుత ం వేపచెట్లన్ని చిగురించి ఆకుపచ్చగా కనిపిస్తున్నాయి.దీంతో వేప చెట్ల వల్ల పకృతి అందం ఉట్టిపడుతుంది. ఎక్కడెక్కడ వేపచెట్లు ఎండి పోయాయో అవన్ని మళ్ళీ చిగురిస్తున్నాయి.దీంతో ఎండిపోతున్న వేపచెట్లను చూసి ఆందోళన చెందిన ప్రజలు మళ్ళీ వేప చెట్లు యధాస్థితికి చేరుకుంటుండంతో ఆనందం వ్యక్తపరుస్తున్నారు.

ఆకుపచ్చగా కనిపిస్తున్న వేపచెట్టు

వీఓఎల సమస్యలను పరిష్కరించాలి

వెల్దండ, మే 16 ప్రభాతవార్త: మహిళ సంఘాల అభివృద్ధిలో వీఓఎల పాత్ర కీలకమని, వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీఎస్పీ కల్వకుర్తి అసెంబ్లీ ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వీఓఎలు చేపడుతున్న దీక్ష 30వ రోజుకు చేరుకుంది. వీఓఎలు చేపడుతున్న సమ్మె శిబిరాన్ని కొమ్ము శ్రీనివాస్‌యాదవ్ సందర్శించి సంఘీభావం తెలిపారు. వీఓఎలు చేపడుతున్నపోరాటాలకు బీఎస్పీపార్టీ ముందుంటుందని మద్దతు తెలిపారు.వీఓఎల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వెల్దండ, మే 16 ప్రభాతవార్త: వెల్దండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా జాతీయ రహదారిపై డిప్యూటీ డీఎంహెచ్‌ఓ భీమనాయక్, డాక్టర్ స్వరూప ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలు దోమల భారిన పడకుండాజాగ్రత్తలుతీసుకోవాలన్నారు.కార్యక్రమంలో డీపీఎంఓ వెంకటయ్య,డీహెచ్‌ఓ శ్రీనివాస్,నటరాజ్, డాక్యనాయక్,మురళీ,మనోజ్, లక్ష్మణ్, గోవర్ధన్, మధుతో పాటు తదితరులు ఉన్నారు.

డీ హైడ్రేషన్‌కు గురికావొద్దు

- ట్రాఫిక్ సిబ్బందికి మజ్జిగ అందజేసిన ఎస్పీ నరసింహ

సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే16, ప్రభాతవార్తః ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ట్రాఫిక్ సిబ్బంది డీ హైడ్రేషన్‌కు గురికావొద్దని ఎస్పీ నరసింహ అన్నారు. మంగళవారం డీజీపీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిబ్బందికి ఎస్పీ మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండలోనే విధులు నిర్వర్తించాల్సి వస్తుందని కావునా వారంతా వేసవి తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు శీతల పానీయాలు, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్‌ఎస్ లాంటివి తాగాలని, కూలింగ్ కళ్లజోళ్లు ధరించాలని చెప్పారు. ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా ఎండ ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో డీఎస్పీమహేశ్,ట్రాఫిక్ సీఐ అశోక్, రెడ్‌క్రాస్‌చైర్మన్‌నటరాజ్,పూర్ణచందర్,ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

టేకు, కలప వేలం

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే16,ప్రభాతవార్తః మమహబూబ్‌నగర్ పాత కలెక్టరేట్ ఆవరణలోని టేకు, మారుజాతి కలపకు సంబంధించి ఈనెల 19న పాత కలెక్టరేట్ ఆవరణలో వేలం వేయనున్నట్లు జిల్లా అటవీశాఖ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల పాటదారులు రూ.50000 జిల్లా అటవీశాఖ అధికారి, మహబూబ్‌నగర్ పేరు మీద డీడీ తీసి పాల్గొనాలని సూచించారు. మిగతా వివరాలకు అటవీ క్షేత్రాధికారి మహబూబ్‌నగర్ కార్యాలయంలో సంప్రదించాలని, నెంబర్ 994 9738086ను సంప్రదించాలని సూచించారు.

కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి రూ.2లక్షల చెక్కు అందజేత

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే16, ప్రభాతవార్త: రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మాషమోని బాలరాజు గత కొన్ని రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఇతనికి కాంగ్రెస్ సభ్యత్వం ఉండడంతో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం ఇన్సురెన్స్ ద్వారా రూ.2లక్షలు మంజూరయ్యాయి. ఈమేరకు మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాలరాజు కుటుంబ సభ్యులు అనిరుధ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటామన్నారు.

డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా అరికడదాం!

డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఇటిక్యాల,మే 16 ప్రభాతవార్త: డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుని అరికడదామని అలాగే డెంగ్యూ, మలేరియా కారక దోమలు మీ ఇంటి పరిసరాలలో మంచినీటిలో పెరిగి వ్యాధులను వ్యాప్తి చేస్తాయని ఈ రోగాలు రాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రభుత్వ ఆసుపత్రి డా. మాధుర్య ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధుర్య మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి లక్షణాలు హఠాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం, భరించలేని నొప్పి,కండరాలు, కీళ్ల నొప్పులు, ఆకలి మందగించడం, వాంతులు, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు ఉంటాయని అదేవిధంగా ఇళ్ల ముందు నీటి నిల్వ లేకుండా చేసుకోవడం, దోమతెరలను వాడటం , దోమలనులార్వా దశలోనే నిర్మూలించడంప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి క్రిమిసంహారక మందులతో పిచికారి చేసుకోవాలని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ ఇఓ శేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు నాగశేషయ్య, ప్రభాకర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ ధరలు

దేవరకద్ర,మే 16 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యా ర్డుకు మంగళవారం 290 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2059 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1549 ధర పలికింది.అలాగే 18 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ.1559 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.1459 ధర పలికింది. అలాగే 18 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5319 ధర పలికింది. అతి తక్కువగా కూడ అంతే ధరపలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవన పరిశీలన

● త్వరలోనే ప్రారంభోత్సవం ● వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన పనులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ రాములుతో కలిసి పరిశీలిస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే16 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నూతన భవనానికి త్వరలో ప్రారంభోత్సవం ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక శాసన సభ్యులు మర్రి జనార్ధన్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు పోతుగంటి రాములుతో కలిసి నాగర్‌కర్నూల్‌లో కొత్తగా నిర్మించిన ఐడీఓసీ ఎస్పీ కార్యాలయ భవనాలను పరిశీలించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయ భవనం, ఎస్పీ కార్యాలయంలో చాలా చక్కగా నిర్మించారని సంతృప్తి వ్యక్తం చేశారు. స్టేట్ చాంబర్, కలెక్టర్ చాంబర్‌లను పరిశీలించారు. విద్యుత్, ఫర్నిచర్, పరిసర శుభ్రత అన్ని పూర్తయ్యాయని, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని పూర్తి అయినందున రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి త్వరలో ప్రారంభోత్సవానికి ముహూర్తం తేదీ ఖరారు చేస్తామని తెలిపారు.ఆ లోపు ఇంకా చిన్న చిన్న పనులు, గార్డెనింగ్ పనులు ఏమైనా ఉంటే పూర్తి చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక శాసన సభ్యులు మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ పోతుగంటి రాములు, ఎస్పీ.కె.మనోహర్, అదనపు కలెక్టర్ మోతిలాల్, ఆర్‌అండ్‌బీ కార్యనిర్వహక ఇంజనీర్ భాస్కర్, జెడ్పీటీసీలు,ఎంపీపీలు,సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, మే 16 ప్రభాతవార్త: అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొని రావాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చినప్పుడే అధికారులు తక్షణమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఎవ్వరైన నిర్లక్ష్యం వహిస్తే చట్టరీత్య చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎంపీటీసీ మోతిలాల్‌నాయక్, సర్పంచ్ లుదార్లకుమార్,శ్రీనునాయక్‌లు మాట్లాడుతూ వర్షాలు వచ్చినప్పుడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ సమస్య పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్తే ఎలాంటి స్పందన ఇవ్వడం లేదని ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులను సమావేశానికి రావాలని సూచిస్తే వారు రాకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు.సమావేశంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్,ఎంపీడీఓ శ్రీనివాస్,ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

గ్రామీణ క్రీడాకారులను ప్రొత్సహించేందుకు క్రీడలు : ఎమ్మెల్యే

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, మే 16 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రొత్సహించడంతో పాటు వారిలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కేసీఆర్ సీఎం కప్ పోటీలకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. వెల్దండ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో మంగళవారం సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, జెడ్పీటీసీ ధ్యాప విజితారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ క్రీడాకా రులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలోనే క్రీడాకారులకు ప్రొత్సా హకం లభిస్తుందని, క్రీడల ద్వారా శారీరక ధారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు చదువుల్లో సైతం రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్ నాయక్, ఎంఈఓ శంకర్‌నాయక్, పీఈటీలు రవి, మోహన్‌లాల్, చందు, మల్లేష్, సందీప్, పంచాయతీ కార్యదర్శులు అల్తాఫ్, మురాహరచారితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

ర్యాలంపాడు ప్రజల త్యాగం మరువలేనిది

◆ సిట్టింగ్ చార్జెస్ 8 కోట్లు 24 లక్షల రూపాయలు కేటాయించిన ఘనత కెసిఆర్‌దే
◆ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
◆ ర్యాలంపాడు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో ప్రభుత్వ సముదాయాల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

ధరూర్,మే 16 ప్రభాతవార్త: మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో ర్యాలంపాడు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో ప్రభుత్వ సముదాయాల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ర్యాలంపాడు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌లో ప్రభుత్వ, పాఠశాల భవనం, గ్రామ పంచా యతీ భవనం, అంగన్‌వాడి కేంద్రం, ప్రాథమిక వైద్యశాల, పశువైద్యశాల, బస్టాప్ నిర్మాణానికి దాదాపు 1 కోటి రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాలంపాడు గ్రామ ప్రజలు త్యాగం చేయడం వల్లనే గద్వాల నియోజకవర్గం సస్యశ్యామలం కావడం జరిగిందన్నారు. ఈగ్రామ ప్రజలు చేసిన త్యాగఫలితం ఎన్నటికి మరులేనిదన్నారు. రిజర్వాయర్ నిర్మాణం కోసం పొలాలను, ఇండ్లను సర్వం కోల్పోయి ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపిన ఈ గ్రామ ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటామన్నారు. గత పాలకులు 15 సంవత్సరాలు ఈ ర్యాలంపాడు గ్రామానికి ఎటువంటి మేలు చేయలేదన్నారు. ఈ ర్యాలంపాడు గ్రామంపై వివక్ష చూపి ప్రజలను ఆదుకోవాలని ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆలోచన కూడా వారు చేయలేదన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో 625 మంది ర్యాలంపాడు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌ను ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి భవి ష్యత్తులో మిగిలిన వారికి కూడా ఇల్లు నిర్మాణాన్ని చేసే విధంగా ప్రభుత్వం తరపున కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆలూరు గ్రామంలో ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని దానినుంచి పట్టణాల వలె ర్యాలంపాడు ఆర్‌అండ్‌ఆర్ సెంటర్‌ను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం తరపునుంచి ప్రత్యేకమైన నిధులను కేటాయించి అద్భుతంగా సుందరమైన ఆర్‌అండ్ సెంటర్‌గా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.త్వరలోనే వారం, పది రోజుల్లో ప్రతి ఒక్కరి ఖాతాలో సిట్టింగ్ ఛార్జీలు డబ్బులు వారి ఖాతాల్లో జమ కావడం జరుగుతుందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో సీఎం కెసిఆర్‌ను మరోసారి ఆశీర్వదించి ఈ ప్రభుత్వాన్ని కెసిఆర్ నేతృత్వంలో మరో సారి ఏర్పాటు చేసుకుని గ్రామాన్ని గద్వాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునే విధంగా చూస్తానన్నారు. రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ మాట్లాడుతూ ర్యాలంపాడు గ్రామ ప్రజలు చేసిన త్యాగఫలం వలన మన గట్టు మండల చివరి గ్రామాల వరకు రైతులకు రెండు పంటలకు నీరందుతుందన్నారు. గత పాలకులు ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మాణంలో కాంట్రాక్టర్‌లతో కమిషన్లు తీసుకుని నాలుగు టీఎంసిల నీటిని నిర్మాణాన్ని రెండు టిఎం సిలకే పరిమితం చేసిన ఘనత గత నాయకులదని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప,జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి నజీమున్నిసాబేగం, జడ్పీటిసి పద్మ వెంకటే శ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ కర్రెమ్మ, ధరూర్ మండలపార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు ఈశ్వరయ్య, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు వెంకట్‌రామ్‌రెడ్డి, సర్వారెడ్డి, భీమ్‌రెడ్డి, హనుమంతురెడ్డి, శ్రీరాములు, భీమ్‌రెడ్డి, ధరూర్ మండల పార్టీ యూత్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి, కార్యక్రమానికి హాజరైన మహిళలు

యువత క్రీడల్లో రాష్ట్రస్థాయిలో రాణించాలి

◆ సీఎంకప్ క్రీడా పోటీలను ప్రారంభించిన జడ్పీటిసి, ఎంపిపి, ఎంపిడిఓ

ఇటిక్యాల,మే 16 ప్రభాతవార్త: యువత తనకు నచ్చిన క్రీడా రంగాన్ని ఎంచుకుని రాష్ట్ర,దేశస్థాయిలో రాణించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ యువతను క్రీడారంగంలో రాణించేందుకు గ్రామీణ ప్రాంతాలలోనే క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారని జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి,ఎంపిడిఓ రాఘవ, ఎస్సైగోకారి యువతకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యువత క్రీడల్లో ఆసక్తిని చూపేందుకు అదేవిధంగా యువతకు నచ్చిన క్రీడారంగాన్ని ఎంచుకుని మంచి ప్రతిభ కనబరుచుకునేందుకుగాను గ్రామీణ స్థాయిలోనే క్రీడా మైదానాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అదేవిధంగా మండల,జిల్లా,రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడా పోటలను నిర్వహిస్తుందని మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా యువత క్రీడలలో రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని యువతకు సూచించారు. వాలీబాల్ క్రీడా పోటీల్లో షాబాద్ గ్రామానికి చెందిన క్రీడాజట్టు మొదటి జట్టు విజేతగా, రెండవ జట్టు విజేతగా మొగలిరావల్ చెరువు గ్రామానికి చెందిన జట్టు, జిల్లా స్థాయికి ఎంపికవగా, అదేవిధంగా కొండేరు గ్రామానికి చెందిన కబడ్డి జట్టు ధర్మవరం గ్రామానికి చెందిన ఖోఖో, క్రీడా జట్టు, అథ్లెటిక్ క్రీడా పోటీల్లో గార్లపాడు గ్రామానికి చెందిన అశోక్, కోదండపురం గ్రామానికి చెందిన ఆనంద్ మంచి ప్రతిభ కనబరిచారు. పై క్రీడా జట్టు జిల్లా కేంద్రంలో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలో పాల్గొంటున్నట్లు ఎంపిడిఓ రాఘవ తెలిపారు. అదే విధంగా క్రీడల్లో మంచి ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.క్రీడా పోటీలను పీఈటీలు నరసింహరాజు, తిరుపతి, భానుచందర్, బీసన్నల ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో మండల పరిధిలోని 13 గ్రామాల యువత పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మాధుర్య, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు శ్రీధర్‌రెడ్డి,యుగంధర్‌రెడ్డి, రామన్‌గౌడ్, వినోద్, పంచాయతీకార్యదర్శులు రేణుక,నాగరాజు,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పీయూ విద్యార్థికి క్యాంపస్ ప్లేస్‌మెంట్

అహ్మద్‌కు ఆర్డర్ కాపీ అందజేస్తున్న పీయూ వీసీ,రిజిస్ట్రార్, ప్రొఫెసర్లు

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే16, ప్రభాతవార్త: పాలమూరు విశ్వ విద్యాలయంలో ఎంబీఏ విద్యార్థి మహ్మద్ ఆదిల్ అహ్మద్ కే12 టెక్నో సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లో మూడు రౌండ్ల ఎంపిక ప్రక్రియ తర్వాత బిజినెస్ మేనేజ్‌మెంట్ అసోసియేట్‌గా ఎంపికైనట్లు పీయూ ఎంబీఏ విభాగం అధిపతి అర్జున్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వైస్ చాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్ రిజిస్ట్రార్ గిరిజామంగతయారు, ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి,టాస్క్ కో ఆర్డినేటర్ ప్రవీణ యూనివర్సిటీలో అభినందించారు. కే12 టెక్నో సర్వీసెస్ ఆర్డర్ కాపీని విద్యార్థికి అందజేశారు. అనంతరం వీసీ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలకు సంబంధించిన స్కిల్స్, నైపుణ్యాలను నేర్చుకోవాలని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అహ్మద్‌కు ప్రస్తుతం 3లక్షలు సంవత్సరానికి ఉంటుందని, 90రోజుల ప్రొబేషన్ తర్వాత రూ.6లక్షలు ఉంటుందని తెలిపారు.

తప్పులు లేని ఓటర్ జాబితానే లక్ష్యం

● మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్

(ఫైల్)

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే16ప్రభాతవార్త: శుద్ధీకరించిన ఓటరు జాబితానే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. మంగళవారం ఆయన తన చాంబర్‌లో ఓటరు జాబితా, ఎన్నికల అంశాలపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ అనంతరం రాజకీయ పార్టీలకు అందజేసిన తుది ఓటరు జాబితా ఆధారంగా ఎక్కడైనా పొరపాటుగా ఓటరు జాబితాలో పేర్లు తీసివేయబడిన, లేదా ఇంకా ఎవరినైనా జాబితాలో చేర్చాల్సి వస్తే చేర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఒక ఇంట్లో 6 మందికి మించి ఓటర్లు ఉన్నట్లయితే మరోసారి వాటిని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను సజావుగా నిర్వ హించేందుకు సహకారం అందించేందుకు రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. అదేవిధంగా కొంతమంది ఓటర్ల పుట్టిన తేదీలు పొరపాటుగా ఒకటి,ఒకటి 1990గా నమోదై ఉన్నచోట అలాంటి వారి ఒరిజినల్ డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు తీసుకుని పరిశీలించి తర్వాత సవరించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 1 నుండి ఈవిఎంల ఫస్ట్ లెవల్ చెకింగ్ ఉంటుందని, కార్యక్రమానికి రాజకీయపార్టీలను ఆహ్వానించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఓటరు జాబితా, ఎన్నికల అంశాలకు సంబంధించి రాజకీయపార్టీలు బూత్‌స్థాయిఏజెంట్లను జాబితాను ఇచ్చినట్ల యితే రాజకీయ పార్టీలకు ఇటు జిల్లా యంత్రాంగానికి కూడా సులువుగా ఉంటుందని అన్నారు. అయితే బూతుస్థాయి ఏజెంట్లు అదే పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరై ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయా రాజకీయ పార్టీ ల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటరు జాబితాలో భర్త ఓటు ఒకచోట, భార్య ఓటు మరోచోట ఉన్నవి, అలాగే ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటుహక్కు ఉండడం, ఇలాంటి వాటిపై వారి సందేహాలను నివృతి చేసుకోవాలన్నారు. ఈ సమావేశానికి టిఆర్ఎస్ తరపున సత్యంయాదవ్, బిజెపి తరపున టౌన్ ప్రెసిడెంట్ రాజేందర్‌రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున ఇద్రిస్, వైఎస్ ఆర్‌పి తరపున బీడీ సామ్యుల్, ఎంఐఎం తరపున సాదతుల్లా, సిపిఐ నుండి బాలకృష్ణ, సిపిఐ ఎం నుండి కురుమూర్తి హాజరయ్యారు.

భూత్పూరు మున్సిపాలిటీకి రూ.5కోట్లు నిధులు మంజూరు

- మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఆల

మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే ఆల

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే16, ప్రభాతవార్త: భూత్పూరు మున్సిపాలిటీకి రూ.5కోట్ల నిధులు మంజూరు చేయడంపై మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈమేరకు కేటీఆర్‌ను ఎమ్మెల్యే ఆల హైదరాబాద్‌లో కలిశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో భూత్పూరు మున్సిపాలిటీగా ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తుచేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి మేరకు నిధులు కోరిన వెంటనే మంజూరు చేసిందుకుసంతోషం వ్యక్తం చేశారు.భూత్పూరు మున్సిపాలిటీలో అన్ని తండాలకు ఇప్పటికే బీటీ రోడ్లు మంజూరు చేసుకొని ఇప్పటికే కొన్ని పూర్తి చేసుకున్నట్లు వెల్లడించారు. పట్టణ ప్రగతిలో భాగంగా రోడ్ల వైడెనింగ్, కూడళ్ల అభివృద్ధి, మిని స్టేడియం, సీసీ నిర్మాణాలు,హరితహారం చేపట్టి అభివృద్ధి చేసుకుంటున్నట్లు తెలిపారు.

నేడు పాలిసెట్ పరీక్ష

- పాలిసెట్ 2023 పరీక్షకు అన్ని ఏర్పాట్లు సిద్ధం
- పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ కమర్ షాజహాన్ సుల్తాన

పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ కమర్ షాజహాన్ సుల్తాన

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 16 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో బుధవారం నిర్వహించే పాలిసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా పాలిసెట్ సమన్వయ కర్త కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. పాలిసెట్ పరీక్ష రాసే విద్యార్థులు ఆయా పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని ఉదయం 11 గంటల నుంచి 1.30 గంటల వరకు పరీక్ష నిర్వహించబడునని తెలిపారు. విద్యార్థులకు ఒక్క నిముషం నిబంధన అమలులో ఉంటుందని, ఒక్క నిముషం ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి వచ్చిన అనుమతి లేదని తెలిపారు.పరీక్షకు వచ్చే సమయంలో తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు హెచ్ బి బ్లాక్ పెన్సిల్ మరియు బ్లూ బ్లాక్ ఏదైనా ఒక పెన్ను తమ వెంట తీసుకొని రావాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 8 పరీక్ష కేంద్రాలు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో, మరో పరీక్ష కేంద్రం బిజినపల్లి మండలంలోని పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పాలిసెట్ పరీక్షకు 3142 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా అందులో 1554 మంది అమ్మాయిలు, 1588 మంది అబ్బాయిలు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. పాలిసెట్ పరీక్షను రాసే విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో రాసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. స్పెషల్ అబ్జర్వర్ ఎస్ జగదీష్‌కుమార్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వర్కాల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

గద్వాల ప్రాంతాన్ని నాలెడ్జ్ సొసైటీగా మార్చడమే లక్ష్యం

● గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

గద్వాల ప్రతినిధి, మే 16 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాలలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల యువతులతో ఈనెల 8 నుండి 16 వరకు నిర్వహించిన ఊర్జా శిబిర ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిబిరాలను నిర్వహించడం ద్వారా యువతులకు శిక్షణనిస్తుందని, వారికి సాధికారత, జీవన నైపుణ్యాలు, విమర్శనాత్మక జ్ఞానం సరైన సాధనాలను అందిస్తుందని, ఇది యువతులు తమ భవిష్యత్తును చేసుకునేలా చేయడమే కాకుండా వారి చుట్టు ఉన్న అనేక మంది మహిళల జీవితాలను ప్రభావితం చేస్తుందని, ఈ యువతులు వివిధ పాఠశాలల్లోని కౌమార బాలికల కోసం నాలుగు రోజులపాటు నిర్వహించే ఔట్‌రీచ్ ప్రోగ్రామ్‌తో 8 రోజుల శిబిరం నిర్వహించడం జరిగిందని, తద్వారా వారి జ్ఞానాన్ని అవసరమైన వారికి కూడా వ్యాప్తి చేస్తుందని తెలిపారు. యువతులను సంప్రదించి, వారికి మంచి భవిష్యత్తును కల్పించే ప్రయత్నంలో హైదరాబాద్‌కు చెందిన ఎన్‌జిఓ వాయిస్ 4 గర్ల్స్ మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో భాగస్వామ్యమై తమ ప్రాజెక్టు ద్వారా 8 రోజుల రెసిడెన్షియల్ క్యాంపును నిర్వహించి ఊర్జాను నిర్వహిస్తుందని తెలిపారు. ఇద్దరి మధ్య అనుసంధానం యువతులు తమకు మంచి భవిష్యత్తును సృష్టించుకోవడానికి వీలు కల్పించే భాగస్వామ్య దృష్టిపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ శిబిరం ద్వారా 100 మంది యువతులు తమను తాము అర్థం చేసుకునేందుకు విభిన్న కార్యకలాపాల ద్వారా తమకు మంచి భవిష్యత్తును సృష్టించుకునేలా చేస్తుందని, యువతులు వృత్తిపరమైన రంగాల్లోకి ప్రవేశించడానికి వారి కెరీర్‌ను కిక్‌స్టార్ట్ చేయడానికి అంచున ఉన్నందున వారి ఆరోగ్యం, భద్రత, హక్కులు, భవిష్యత్తు ప్రణాళిక, స్వీయ అవగాహన గురించి క్లిష్టమైన సమాచారాన్ని వారికి అందించడానికి పాఠ్యాంశాలు రూపొందించబడ్డాయని, తద్వారా వారు తమ గురించి ఆటలో వారి పర్యావరణం గురించి తెలుసుకోవడంలో సహాయపడతారని తెలిపారు. యువతులు తమ ఊర్జాను, వారిలోని బలపరిచే శక్తిని కనుగొన్నప్పుడు, వారు ఆపుకోలేక పోతారని వాయిస్ అభిప్రాయపడిందని అన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న 61 మంది యువతులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ పల్లవి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీపతి నాయుడు, సీనియర్ ప్రాజెక్టు ఆఫీసర్ భాగ్యశ్రీ, ట్రైనర్స్ సుచిత్ర, అనూష, ట్వింకల్, హన్సిక పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

హాజరైన మహిళలు

మాట్లాడుతున్న గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

మండుతున్న ఎండలో పల్లెబాట

గ్రామాల అభివృద్ధి చెందే విధంగా పనిచేస్తాం : పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి

మహ్మదాబాద్,మే 16 ప్రభాతవార్త: పల్లెలను పట్టణాలు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మహ్మదాబాద్ మండల పరిధిలోని ఆముదాలగడ్డ తండా గాదిర్యాల్, చౌదర్‌పల్లి, పెద్దతండా, మంగంపేట, ముకర్లబాద్, జూలపల్లి గ్రామాలలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండేవి కావని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక గ్రామాల పట్టణాలను తలపిస్తున్నాయని తెలిపారు. అదే విధంగా ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో పనులు జరిగాయని అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రతి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో పర్యటించి గ్రామస్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో అవసరం మేరకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. వచ్చే నెలలో కొత్త పింఛన్లు కొత్త ఇండ్లు ప్రతి ఊరికి మంజూరు చేయిస్తామని తెలిపారు.కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి మాధవి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గిరిముని లక్ష్మినారాయణ, బిఆర్ఎస్ పార్టీ మహ్మదాబాద్ మండల అధ్యక్షుడు బిక్షపతి, సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, సర్పంచ్ కిరణ్‌కుమార్‌రెడ్డి,సర్పంచ్ రమేష్, వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పల్లెబాటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

మలేరియా, డెంగీ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

ఈనెల 17నుంచి 23 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం: మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి రవినాయక్

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే16, ప్రభాతవార్త: ఈ నెల 17 నుంచి 23వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ జి రవినాయక్ ఆదేశించారు. ఈ విషయమై మంగళవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో మండలాల ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, రహదారులను శుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండే లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని పడిపోయేందుకు సిద్ధంగా ఉన్న పాఠశాలలు, ఇండ్లను గుర్తించి తక్షణమే తొలగించాలని ఆదేశించారు. దోమల కారణంగా ప్రజలు మలేరియా, డెంగీ బారిన పడకుండాఅవగాహన కల్పించాలని, పారిశుధ్య కార్యక్రమాలతోపాటు ఫాగింగ్ చేయాలని, నీటి గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయాలని, శుక్రవారం డ్రై డే నిర్వహించాలని కోరారు.తెలంగాణ గ్రామీణక్రీడా ప్రాంగణాల్లో భాగంగా జిల్లాలో కేవలం 41శాతం మాత్రమే క్రీడా ప్రాంగణాలు చేపట డం జరిగిందని ఎంపీడీవోలు శ్రద్ధ వహించి స్థలాలను గుర్తించాలన్నారు. ప్రత్యేక అధికారులు,తాసిల్దార్లు ధాన్యం కొనుగోలుకేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీల సంఖ్య తక్కువగా ఉండడం, సరాసరి వేతన దినాల సంఖ్య తక్కువగా ఉండడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ వైకుంఠ ధామాలు, విద్యుత్, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో డీపీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవోయాదయ్య, తాసిల్దార్లు, మండలాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న కలెక్టర్ జి రవినాయక్

వయోవృద్ధుల హక్కులకు రక్షణ కల్పిస్తాం

-జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త: కన్నబిడ్డల ఆదరనకు ప్రేమ, అప్యాయతలకు దూరమై అనాథ శరణాలయంలో బ్రతుకులు వెలదీస్తున్న వృద్ధుల హక్కులకు భంగం కలుగకుండా రక్షణ కల్పించేందుకు సహకరిస్తాని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం బిజినపల్లి మండల శివారులోని ప్రశాంతి నిలయ అయిన వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వయో వృద్ధులకు తమ హక్కులు పరిరక్షణ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ యజమాని అయిన వ్యక్తి తన కుటుంబం అభివృద్ధి కోసం పిల్ల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని సర్వస్వాన్ని దారపోసి అభివృద్ధి చేస్తాడు అయితే వ్యక్తి చివరి రోజుల్లో తాము కని పెంచిన పిల్లల నుంచి ప్రేమ అప్యాయతలకు నోచుకోకుండా నిరాదరణకు గురై వృద్ధాశ్రమాలను ఆశ్రయించడం మనస్సును బాధ కలిగించే విషయమన్నారు. ఆరోగ్య పరమైన సమస్యలు పరిష్కరించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సహకారం తీసుకొని వైద్య సేవలు అందిస్తామని న్యాయమూర్తి సూచించారు. అనంతరం న్యాయమూర్తులు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరి శ్రీమతి జి.సబిత,డిస్ట్రిక్ట్ లీగల్ ఎయిడ్ ఢిఫెన్స్ కౌన్సిల్ ఎం.మధుసూదన్‌రావు, డిప్యూటీ లీగల్‌ఎయిడ్ ఢిఫెన్స్ కౌన్సిల్‌ఎసిపి శ్రీరామ్ ఆర్య, సూపరింటెండెంట్ దేవిక, సీనియర్ న్యాయవాది బాబు, ఆశ్రమ నిర్వాహకురాలు, న్యాయవాది రాంబాబు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చూపు లేని అభాగ్యుడికి కంటిచూపైన ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే16 ప్రభాతవార్త: తాడూర్ మండలంలోని అంతారం గ్రామానికి చెందిన తర్వేల్ బాబు గత కొన్ని రోజులుగా రెండు కళ్లు చూపు కోల్పోయి బాధ పడుతున్నాడు. ఆపరేషన్ చేస్తే చూపు మళ్లీ తిరిగి వస్తుం దని డాక్టర్స్ సూచించడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ఆపరేషన్ చేయించుకోలేకపోయాడు.ఆ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి తర్వేల్ బాబు రెండు కండ్ల ఆపరేషన్ కోసం రూ.75 వేలను కుటుంబ సభ్యులకు అందించారు. తర్వేల్ కంటి చూపుకు సహకరించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తెలిపారు.

పాగుంట గ్రామాన్ని సందర్శించిన తహసీల్దార్

కెటిదొడ్డి,మే 16 ప్రభాతవార్త: మండల పరిధిలోని పాగుట గ్రామంలో ఇండ్ల పట్టాల స్థలం కోసం ఊరికి అనుకూలంగా ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నంబర్లు ప్రకారం 209/1/2లో 3.20 గుంటలు, 209/1/3లో 3.04 గుంటలు, 209/1/4లో 3.36 గుంటలు భూమి మొత్తం పది ఎకరాల ఇరవై గుంటల ప్రభుత్వ భూమిని కెటిదొడ్డి తహసిల్దార్ సుందర్‌రాజ్, ఆర్ఐ ఉదయ్‌కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని ఇక్కడ ప్రభుత్వ భూమిని పరిశీలించగా ఈ భూమి నివాస యోగ్యంగా ఉందని ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందకు ఇక్కడ అనువైన స్థలమని ఈ భూమికి సంబంధించిన నివేదికను త్వరలోనే జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తహసిల్దార్ సుందర్‌రాజ్ తెలిపారు. అలాగే గ్రామంలో రెండవ రోజు జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించి గ్రామంలో ప్రతి ఒక్కరు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను కోరారు. అనం తరం గ్రామంలో ఉన్న రేషన్ డీలర్ షాప్‌ను తనిఖీ చేశారు. అనంతరం అక్క డ ఉన్న వైద్య సిబ్బందితో అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ అన్ని సౌకర్యాలు కల్పించినందుకు అభినందించారు. కార్యక్రమంలో నవీన్ కుమార్‌రెడ్డి,డీలర్ భీంరెడ్డి, డాక్టర్లు, ఎఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్లు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జాతీయ డెంగ్యూ దినోత్సవం..

జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న జిల్లా ఉప వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటదాస్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 16 ప్రభాతవార్త: డెంగ్యూ వ్యాధి ఎడిస్ ఈజిప్ అనే దోమ కుట్టడం వల్ల వస్తుందని, డెంగ్యూ అనే దోమ పగటిపూట కొడుతుందని, డెంగ్యూ వ్యాధికి ప్రత్యేకమైన చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమని జిల్లా ఉప వైద్యా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.వెంకటదాస్ పేర్కొన్నారు. మంగళవారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటదాస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు తీవ్రమైన తలనొప్పి ఉండటం, తీవ్రమైన జ్వరం, శరీరంపై దద్దులు, చర్మం ద్వారా రక్తస్రావము కండరములు మరియు ఉంటాయని, డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండాలంటే ప్రజలందరు బాధ్యత వహించాలని, ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో మీరు నిల్వ ఉంచకుండా చూసుకోవాలన్నారు.కార్యక్రమంలో డాక్టర్‌నారాయణస్వామి, శ్రీనివాసులు, నిరంజన్ సాగర్, కేశవులు, దేవేందర్, పర్వతాలు, రాజేశ్వర్, సూపర్‌వైజర్లు రమాదేవి, రజిత,ఆరోగ్య కార్యకర్తలురాజవర్ధన్‌రెడ్డి, దేవయ్య,ల్యాబ్ టెక్నిషియన్లు నారాయణ,ప్రభాకర్‌రెడ్డి, ఎఎన్ఎంలుచంద్రకళ,కవిత, సరస్వతి, అరుణ ఉన్నారు.

పేద మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య

-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 16 ప్రభాతవార్త: పేద మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గురుకులాలు ఏర్పాటు చేసిన నాణ్యమైన విద్యకు దోహద పడుతుందని ఆయన పేర్కొన్నారు. ఎంజెఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాడూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని అన్ని మౌలిక వసతులతో, సదుపాయాలతో నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను నాణ్యతగా చేపట్టి వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. అదే విధంగా కుమ్మెర గ్రామంలో మెగా కంపెనీ సహకారంతో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాన్ని కూడా పరిశీలించి పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. తాడూర్ మండలంలోని గుంతకోడురు గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి ద్వితీయ బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజినపల్లి మండలం కార్కొండ గ్రామంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆలయాల వద్ద నిర్వాహకులు,అర్చకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయాల నిర్వాహకులు, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.